# పులివేట

## బల్లిగం పాండురంగారెడ్డి

గవర్నమెంటు డాక్ బంగ్లాలో కూర్చుని తీరికగా ఆలోచిస్తున్నాడు ఫారెస్ట్ ఆఫీసర్ రంగారావు. రంగారావుకి 'టైగర్ రంగారావ'నే పేరుంది. కారణం ఒకటి.. అతనెప్పుడూ డ్యూటీ విషయంలో చాలా కఠినంగా వుంటూ ఉంటాడు. రెండు.. పులి వేట అంటే అమితమైన ఉత్సాహం చూపిస్తాడు. అతని ఐదేళ్ళ సర్వీసులో కనీసం డజనుకుపైగా పులుల్ని వేటాడేడు. అంత చక్కటి గురి అతనిది.

ఎంతో గడుసరి మెకాల్ని సైతం ఒకే ఒక్క గుండు దెబ్బతో నేల జారేట్లు కొట్టడం అతని అద్భుతమైన షికారీకి నిదర్శనం. ఇంతవరకూ కూడా వేటలో రెండవ గుండు ఉపయోగించిన పాపాన పోలేదు. పెద్ద పెద్ద ఆఫీసర్లు సైతం పులి వేటలో అతనికున్న నైపుణ్యాన్ని చూడడం కోసం అతడితో రాత్రిళ్ళు అడవిలో మంచెమీద కూర్చుని పడిగాపులు పడతారు.

అతని వయసిప్పుడు ఏభై దాటుతున్నా కూడా ఇప్పటికీ పులివేట అంటే అతనికి అమితమైన సరదా.

పనిలో అతి కఠోరంగా వుండే అతను కష్టపడి పని చేసేవారంటే భలే ఇష్టపడతాడు. అందుకనే ఐఎఫ్ఎస్ పాసై కొత్తగా జాయిన్ అయిన జానకిరావ్ తనకి చేరువ కాగలిగాడు. పనిలోనే చలాకీగా తిరుగుతూ పని చేయడంలోనే విశ్రాంతి తీసుకోగల మనస్తత్వం గల జానకిరావ్‌ని అత్యంత అనురాగంతో చూడగలిగాడు.

జీవితంలో పున్నమి వెన్నెల వెలుగునీ, అమావాస్య కటిక చీకటిగల కాళరాత్రులనీ సమానంగా రుచి చూసిన రంగారావుకి జీవితంలో కన్నుల వెలుగు లావణ్య.

లావణ్య ఎవరో కాదు, అనూరాధ తనకి జీవితంలో ఆనందాలని పంచి ఇచ్చిన రోజుల అందాల గురుతు లావణ్య. చిట్టితల్లి లావణ్యని తనకి వదిలేసి అనూరాధ అనంత విశ్వంలోకి కలసిపోయింది.

అప్పటినుండి లావణ్యని అరచేతులమీదుగా పెంచి పెద్ద చేసాడు. అనేకమంది అగమ్యమైన జీవన మార్గాన్ని సరి చేసుకోవడానికి మరో జీవన సహచరిని చూసుకోమని ఎన్నో విధాల నచ్చచెప్పడానికి చూశారు.

కానీ ఆ వచ్చే స్త్రీమూర్తి లావణ్యని ఏ దృష్టితో చూస్తుందో చిట్టితల్లికి తల్లిగా రావడానికి ఒప్పుకుంటుందో లేదో అన్న భయంతోనూ, జీవితంలో ఒకరికిచ్చిన మనస్సుని వాళ్ళే మళ్ళీ ఇంకొకరికి ఇవ్వడానికి మనస్సు అంగీకరించక, ఒక స్త్రీ స్పర్శకి అలవాటుపడిన శరీరం మరో స్త్రీకి పంచి ఇవ్వలేకా పునర్వివాహ ప్రస్తావనని సున్నితంగా తిరస్కరించాడు రంగారావు.

లావణ్యని విశాఖపట్నంలో ఓ బోర్డింగ్ స్కూల్లో జాయిన్ చేసి అడవే తన స్వర్గంగా విధి నిర్వర్తించడం కోసమే జీవిస్తున్నట్లుగా జీవితాన్ని క్రమబద్ధంగా కొన్ని నియమాలకి కట్టుబడి నడిపిస్తూ 'టైగర్ రంగారావు' అనే పేరు సార్థకం చేసుకున్నాడు.

లావణ్యని చూడాలనుకున్నప్పుడు తన జీపులో క్షణాలమీద వాల్తేర్ చేరుకునేవాడు. ప్రతి నెలవులకీ లావణ్యని ఇంద్రపురి మన్యాలకి ఇంటికి తీసుకుని వచ్చేవాడు. ప్రతిక్షణం లావణ్యలోనే అనూరాధను చూసుకుంటూ బ్రతుకే లావణ్యగా, లావణ్యే తన బ్రతుకుగా కాలం గడిపేడు.

ఆ అడవిలో శరద్రాత్రుల్లో ఎన్నో పున్నమి రాత్రులు వెన్నెల వెలుగుల్లో మంచెమీద కూర్చుని గతాన్ని నెమరు వేసుకుంటూ వన్యమృగాలని చూడడం అతనికి ఆనందంగా ఉండేది. ఒక్కోసారి వేటాడ్డం సరదా అనిపించేది.

పులిని ఒక ఒక్క గుండుతో నేలగొరిగేలా చేయడం వేటలోని అతని నేర్పరితనానికీ, నిశ్చలమైన గురికీ, లక్ష్యశుద్ధికీ నిదర్శనం. రెండో గుండు ఉపయోగిస్తే ఈ రంగారావు 'టైగర్ రంగారావు' కానేకాదని సగర్వంగా చెప్పుకునేవాడు.

నిజానికి జానకిరావ్ డ్యూటీలో చాలా సిన్సియర్‌గా ఉండేవాడు. డ్యూటీ విషయంలో జానకిరావ్ టైగర్ రంగారావుకి అనుచరుడనే అందరూ అనుకునేవారు.

ఈ నిర్జనారణ్యంలో జానకిరావ్ వచ్చిన తరువాత తనకి తోడు దొరికినట్లుగా ఫీలయ్యాడు. అంతకు ముందు ఎందరో అసిస్టెంట్స్ మారారు. కానీ జానకిరావ్‌లాగా ఇంత చేరువ కాగలిగిన వ్యక్తి ఏ ఒక్కరూ తారసపడలేదు అతనికి.

డ్యూటీ అంటే ఏదో కర్తవ్యంలా చేసుకుపోయేవారేగానీ జానకిరావ్‌లా నిష్ఠతో చేసేవారుకాదు. అందుకే జానకిరావ్ అంటే తనకి ఎంతో గౌరవం. జానకిరావ్ ఓ అసిస్టెంట్ అన్న భావంతో కాకుండా ఓ మంచి స్నేహితుడిలాగా, ఆత్మీయునిలాగా చూడసాగాడు. ఇన్నేళ్ళ ఒంటరి జీవితంలో సరైన తోడు దొరికినట్లుగా ఫీలయ్యాడు.

జానకిరావ్‌తో ఏర్పడిన ఈ బంధం అతని పెళ్లి అయిన తరువాత మరింత గట్టిపడింది. మాలతి జానకిరావ్ జీవితంలో ప్రవేశించి అస్తమానం తనని 'బాబాయ్ బాబాయ్, అంకుల్' అని పిలుస్తూ జీవితంలో లావణ్య దూరంగా ఉన్న రోజుల్లో కూడా లావణ్యని మరపింపజేసింది.

ఒక్కరోజు లావణ్య దగ్గర లేనప్పుడు రాత్రుళ్ళు భయంకరమైన ఒంటరితనం తనని తినేస్తున్న సమయాల్లో దిండులో ముఖం దూర్చి సైలెంట్‌గా ఏడ్చేవాడు అనూరాధ తనకి వేసిన శిక్షకు కుమిలిపోతూ.

ఒకరోజు ఇటువంటి సమయంలోనే మాలతి ఎలా కనిపెట్టిందో ఏమోగానీ "ఏం బాబాయ్! నీలో నువ్వే అలా బాధపడుతున్నావ్?" తన దగ్గరున్న చనువువల్ల అడిగేసింది.

"అబ్బే ఏం లేదమ్మా మాలా. నేను బాధపడ్డం లేదు" అని పేలవంగా నవ్వేసాడు తను.

"కన్నీళ్లతో తడిసిన తలగడా, ముఖాన బలవంతాన తెచ్చి పెట్టుకున్నట్టున్న ఆ నవ్వూ అబద్ధం చెప్పవు అంకుల్" అంది మాలతి.

మాలతి మాటలకి హాయిగా నవ్వేస్తూ "టైగర్ రంగారావు కంటివెంట ఎప్పుడూ నీరు కారదమ్మా మాలా" అన్నాడు రంగారావు వాతావరణాన్ని తేలిక పరుద్దామన్న ఉద్దేశ్యంతో తెచ్చిపెట్టుకున్న గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ.

"అయితే పులులకి మనస్సులుండవా అంకుల్?" అంది మాలతి రెట్టిస్తూ కాస్త సీరియస్‌గానే.

"ఈ విషయం ఇంతవరకూ ఆలోచించనే లేదమ్మా మాలా" అన్నాడు రంగారావు హాస్యంగా కొంత ఆశ్చర్యాన్ని అభినయిస్తూ.

"హాస్యం కాదంకుల్. లావణ్యని చూడాలనుకుంటే వెళ్లొచ్చుగా. రాత్రుళ్ళిలా మీరు నిద్రపోకుండా ఇలా ఏడుస్తూ కూచుని ఆరోగ్యం పాడు చేసుకుంటే ఎలా చెప్పు?" అని సున్నితంగా మందలించింది.

మాలతి అలవాటే అంత. ఏది చెప్పాలనుకుంటుందో అది సూటిగా చెప్పేస్తుంది.

లావణ్య కూడా అంతే. అదే మంకుపట్టు.

"రాత్రిళ్ళు హార్లిక్స్ త్రాగమంటే ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు డాడీ? మీరు హార్లిక్స్ త్రాగేవరకూ నేను భోజనం చేసేదిలేదు" అని రాత్రికి రాత్రి జీపు డ్రైవర్ని పట్నానికి పంపించి రెండు హార్లిక్స్ బాటిల్స్ తెప్పించింది.

నిజానికి లావణ్య పరోక్షంలో మాలతిలోనే లావణ్యని చూసుకుని బ్రతుకుతున్నాడు.

అలా మరింత గట్టిపడింది జానకిరావ్‌తో తన బంధం మాలతి రాకతో. మాలతికి ఏ కష్టం వచ్చినా

సహించేవాడుకాదు రంగారావు.

మన్యాలకి క్రొత్తగా కాపురానికి వచ్చినరోజుల్లో మాలతి డల్‌గా ఉండేది. పట్నవాసం నుండి ఒక్కసారిగా అడవుల్లోకి రావడం వలన ఒంటరితనం ఫీలయ్యేది.

''పిక్చర్‌కి తీసుకెళ్లమని చెప్పండి అంకుల్'' అని జానకిరావ్ ఎదుటనే అడిగేసేది నిర్భయంగా తనని.

''అవునోయ్ జానకీ! కొత్తగా పెళ్లయిన జంట వీకెండ్స్‌లోనయినా పిక్చర్‌కనీ, అలా అలా తిరగొచ్చుకదా. మాలతికి హోమ్‌సిక్‌నెస్ రాకుండా చూడు'' అని సున్నితంగా మందలిస్తే-

''ఊరుకోండి మామయ్యగారూ! మండేస్‌లో మీ ఇన్‌స్పెక్షన్ ప్రోగ్రామ్స్ అటెండ్ అవ్వాలిగదా. డ్యూటీ ఫస్ట్'' అనేవాడు జానకిరావ్.

మాలతి ఉడుక్కునేది.

''ఇలాగైతే నీకు ఛార్జిషీటు ఇవ్వాల్సి వుంటుంది. ఇకమీదట మాలతి మనస్సు నొచ్చుకోవడానికి వీల్లేదు జాగ్రత్త'' అని వార్నింగ్ జారీ చేసాడు రంగారావు తన ఆఫీసర్ హోదాని జానకిరావ్‌కి జ్ఞప్తికి తెస్తూ.

లావణ్యతో కూడా మాలతికి మంచి స్నేహం కుదిరింది.

లావణ్యని చూడ్డానికి వెళ్లినప్పుడల్లా మాలతి కూడా జీప్‌లో వెళ్ళేది. సెలవుల్లో లావణ్య వచ్చినప్పుడల్లా ఇద్దరూ కలిసే తిరిగేవారు.



ఆ విధంగా రెండు కుటుంబాల మధ్య విడదియ్యని బంధం ఏర్పడింది. వారిద్దరూ సమవయస్కులవడం మూలాన ఏ అరమరికలూ లేకుండా ఒకే కుటుంబంలోని వ్యక్తుల్లా కలసిపోయారు.


అటువంటి జానకిరావ్ తనకే ఇంత ద్రోహం తలపెడతాడా?

రంగారావు ఒళ్ళు ఆవేశంతో కుతకుత ఉడికిపోయింది.

ఆ రోజు తన కళ్లని తనే నమ్మలేకపోయాడు.

మామూలుగా తనకుండే అలవాటు చొప్పున పున్నమినాటి రాత్రి వన్యమృగాల్ని చూడడం కోసమని సాయంత్రమే జీపు తీసుకుని బయల్దేరి మంచెమీద కూర్చున్నాడు రంగారావు. అప్పుడే వేసవి సెలవులకని లావణ్య వచ్చి వారం రోజులకు పైగా అయింది.

కొంతసేపు మంచెమీద కూర్చుని ఆ ఆ రోజెందుకో విసుగనిపించి చీకటి పడుతూనే రిటర్న్ అయ్యాడు.



## పంచదార

''ఇదేం పంచదారే అమ్మాయ్. ఎన్నిసార్లు కలిపినా కాఫీ తియ్యగా లేదు'' విసుక్కుంది అత్తగారు.

''మీరు వంటింట్లోకి వచ్చేటప్పుడు కళ్ళజోడు పెట్టుకుని రండత్తయ్యగారూ. అది బొంబాయి రవ్వ. పంచదార కాదు'' విసుక్కుంది కోడలు.

**- కె.వి.ఆర్.కె. మూర్తి** (గుంటూరు)

## మతిమరుపు

''డాక్టర్‌గారూ! ఈమధ్య మతిమరుపు మరీ ఎక్కువ అయింది. నేనేం చేయాలో చెప్పండి'' అడిగాడు చలపతి.

''ఎందుకైనా మంచిది. ముందుగా బిల్లు కట్టేయండి. ఆ తరువాత వైద్యం ప్రారంభిస్తాను'' జవాబిచ్చాడు డాక్టర్.

## బహుమతి

''ఈ సంవత్సరం పండుగుకు అల్లుడికి ఏమివ్వాలనుకుంటున్నావు?'' మిత్రుడ్ని అడిగాడు శివయ్య.

''కుక్కను'' బదులిచ్చాడు మిత్రుడు.

''అదేమిటి?''

''అతనికి ఎంత పెట్టినా విశ్వాసంలేదు. కనీసం ఆ కుక్కను చూసి అయినా నేర్చుకుంటాడని..''

## హడావుడి

''ఆఫీసుకు వచ్చి అరగంట కాలేదు. పైగా గంట లేటుగా వచ్చావు. మళ్ళీ వెంటనే ఇంటికి వెళ్ళాలంటున్నావు. ఏమిటి నీ ఉద్దేశ్యం?'' అప్పారావుపై మండిపడ్డాడు మేనేజరు.

''ఏం చేయమంటారు సార్! ఈ హడావుడిలో పాంటు వేసుకు రావడం మర్చిపోయాను.''

**-వల్లూరి సోమరాజు** (నీలాద్రిపురం)

''అనూ! నాకెందుకీ ఒంటరితనాన్ని మిగిల్చి వెళ్ళావు'' అనుకుంటూ నిట్టూరుస్తూ జీపు గేరేజ్‌లో పెట్టి వరండాలో అడుగుపెడుతూనే కాళ్ళకి బ్రేకులు పడ్డాయి.

లోన తన గదిలో డిమ్ రెడ్ లాంప్ వెలుగులో రెండు నీడలు... గుసగుసలు...

రంగారావు నవ్వుకున్నాడు తన పండు మీసాలచాటున.

'బహుశా నేను లేననుకుని మాలతి, జానకిరావ్...ఓహ్!

మెట్లు దిగుతూనే రంగారావు నిశ్చేష్టుడయ్యాడు.

వెన్నెల వెలుగులో ఎదురుగా వున్న జానకిరావ్ బంగ్లా ఆవరణలో అప్పుడే తెల్లని చీరలో అప్సరసగా వెలిగిపోతున్న మాలతి?

తన కళ్లని తనే నమ్మలేకపోయాడు.

అంటే తన గదిలో జానకిరావ్-లావణ్య.

మళ్లీ వరండాలో అడుగుపెట్టి నిశితంగా చూసాడు.

'హే భగవాన్! ఏమిటీ పరీక్ష?'

లోన తన్మయత్వంతో జానకిరావ్, లావణ్య.

ఇప్పుడు ఏమయినా రచ్చచేస్తే తన పరువే పోతుంది.

అనాలోచితంగా వరండాలో లైట్ ఆన్ చేసాడు ఏం చేయడానికి తోచక.

వరండాలో లైటు వెలుగు జిమ్మేసరికి లోన వున్న జంటకి డిస్టర్బెన్స్ అయి పెరటి గుమ్మంలోంచి జానకిరావ్ జారుకున్నాడు చల్లగా.


లావణ్య తొట్రుపాటుతో తలుపు తీస్తూ ఆశ్చర్యంగా ''డాడీ'' అంది.

పులి పంజాలో చిక్కుకున్న మేకపిల్ల లావణ్య.

నిశ్చలంగా గంభీరమైన ముద్రతో మౌనంగా తన గదిలోకి చేరుకుని లైటార్పి పడుకున్నాడు రంగారావు.

జీవితంలో లావణ్యకి అన్నీ సమకూర్చానే అని సంతృప్తిపడ్డ తనకి ఈ వయసులో లావణ్యకి ఇవ్వాల్సిందేది ఇవ్వలేకపోయేడో రంగారావుకి ఇప్పుడర్థమైంది.

ఎదిగిన కూతురికి ఎలా చెప్పడమా అని మదనపడసాగాడు రాత్రల్లా.




జానకిరావ్ సంగతి తనకి బాగా తెలుసు. అతనికున్న బలహీనత స్త్రీలోలత్వం.

ఎన్నోసార్లు తన చెవివరకూ వచ్చిన రిపోర్టులని త్రోసిరాజన్నాడు రంగారావు. రెడ్‌హాండెడ్‌గా కంటబడిన సందర్భాల్లో కూడా తను ఎన్నోసార్లు జానకిరావ్‌ని రక్షించాడు.

''వయసు చపలత్వాన్ని అదుపులో వుంచుకో. లేకుంటే కష్టాల్ని కోరి తెచ్చుకున్నవాడివవుతావు'' అని సున్నితంగా మందలించాడు.

నిజానికి తనేగానీ తల్చుకుంటే మొట్టమొదటే జానకిరావ్‌ని మసి చేసేసి ఉండేవాడు. కానీ ఎందుకో జానకిరావ్‌పట్ల తన హృదయం సున్నితంగా పని చేసింది. విధి నిర్వహణ విషయంలో చాలా సిన్సియర్‌గా ఉండే అతనంటే ఎందుకో తనకే తెలియని ఆప్యాయత ఏర్పడింది.

మాలతి రాకతో జానకిరావ్ చక్కబడతాడని ఆశించాడు. మారాడనే అనుకున్నాడు.

ఇదేనన్నమాట మాలతి అప్పుడప్పుడు దిగులుగా ఉండడానికి కారణం.

అంటే మాలతి వచ్చినాకూడా తన అలవాట్లని మార్చుకోలేదు జానకిరావ్.

రుచులు మార్చగలిగిన పులి జానకిరావ్.

మేనీటర్.

ఒక్కసారి మనిషి రక్తాన్ని చూసిన పులి మాటిమాటికీ జనపదాల్నే వెతుకుతూ వుంటుంది.

ఇక ఉపేక్షించి లాభంలేదు. నిప్పు తన ఇంటివరకూ వచ్చింది.

మర్నాడు మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ దగ్గర రంగారావు ''లావణ్యా!'' అని మార్దవంగా పిలిచాడు.

''ఏం డేడీ?'' అంది లావణ్య.

అమాయకంగా కనబడే లావణ్య ముఖంలో అనూరాధ నీడలు వెదుకుతూ ''అమ్మా లావణ్యా! నిన్న రాత్రి నీతో జానకిరావ్...''

''అవును డాడీ! ఐలైక్ హిమ్ వెరీమచ్'' అంది తడుముకోకుండా.

లావణ్య చెంప ఛెళ్ళుమంది.

''నువ్వేం మాట్లాడుతున్నావో తెలిసే మాట్లాడుతున్నావా? ఏది మంచో ఏది చెడో తెలుసుకోలేని వయస్సు నీది. జానకిరావ్ పెళ్లి అయిన వాడు. నీకు తగిన సంబంధం చూసి పెళ్లి చేస్తాను. అంతవరకూ నీ హద్దుల్ని తెలుసుకుని ప్రవర్తించు. కూతురికి తల్లి చెప్పాల్సిన నీతులు, నేను నీకు చెప్పాల్సి వస్తుందని అనుకోలేదు. అయాం సారీ'' అంటూ బైటికి వెళ్లిపోయాడు విసురుగా.

ఉపాయంతో ఈ సమస్య పరిష్కరించాలి. అంతేగానీ చెప్పి ప్రయోజనం లేదనుకున్నాడు రంగారావు. పైకి మాత్రం జానకిరావ్‌తో చనువుగానే ఉంటున్నాడు.

రంగారావు మస్తిష్కం ఆలోచనల తీవ్రతకి వేడెక్కిపోయింది.

హృదయం తనపట్ల జానకిరావ్ చేసిన ద్రోహ చింతనకి మండిపోతోంది.

''దొరా! చింతలతోపుల్లో మెకం తిరుగుతోంది దొరా! మాటిమాటికీ మా పల్లెమీద పడి మడుసుల్ని తింటోంది'' అంటూ ఓ అటవికుడు చెప్పిన మాటల్తో ఈ లోకానికి వచ్చాడు రంగారావు. తన

ఆలోచనల గొలుసు త్రెగిపోయింది.

డాక్ బంగ్లా ఆవరణలో తను కూర్చున్న కుర్చీ ఎదురుగా సవినయంగా చేతులు కట్టుకుని నిల్చున్నాడు ఆ అడవి మనిషి.

''ఏంటీ? మేనీటర్! ఎక్కడరా?'' అని అడిగాడు.

పులివేట అంటే సరదా వేసింది.

''చింతల తోపుల్లో దొరా. గరిభీరగెడ్డ ఒడ్డున నిన్నటేల ఇద్దర్ని ఏసేసింది దొరా!''

''సరే పద. చూపెట్టు దారి'' అంటూ జీప్ తీసాడు రంగారావు.

ఓ గంటలో ప్రదేశం పరిశీలించి పులి అడుగుజాడల్ని చూసి అనువైన చోట ఎదురెదురుగా రెండు చెట్లమీద రెండు మంచెలు కట్టించాడు. భారమంతా ఒకే త్రాటిమీద వచ్చేలాగా ప్రత్యేకంగా కట్టించాడు.

ఈ రోజు వేటలో పులి పడిపోయి తీరాలి.

జానకిరావ్‌ని కూడా ఆహ్వానించాడు పులివేటకి.

జానకిరావ్ పులివేట గురి రంగారావు దగ్గరే నేర్చుకున్నాడు. రెండు మూడు సందర్భాల్లో రంగారావు 'మొదట నువ్వేయ్. తప్పించుకుంటే నేను చూసుకుంటాను' అని చెప్పి జానకిరావ్ లక్ష్యశుద్ధిని ఇంప్రూవ్ చేసాడు. సాయంత్రం మునిమాపువేళకి జీపులో ఫ్లాష్‌లైట్లు, గన్స్, తూటాలు, టార్చిలైట్లు, ఫ్లాస్క్‌నిండా టీ, బిస్కెట్లు పెట్టుకుని నిర్దేశించిన స్థలానికి చేరుకున్నాడు.

రాత్రి సుమారు ఎనిమిది అవుతోంది.

ఫుడ్ స్నాక్స్ కానిచ్చేసి జానకిరావ్‌ని ఎలర్ట్ చేసి ఎదురుగావున్న మంచె మీదకి ఎక్కించేసి తను ఇవతలి మంచెమీద మాటువేసి కూర్చున్నాడు.

రెండు మంచెలకీ మధ్యన అనువైనచోట ఓ చెట్టుకి ఒక మేకపోతు బలి కట్టబడింది.

నిశ్శబ్ద నిశీథిలో ఉండుండి వన్యమృగాల అరుపులు గుండెలదిలేలాగా వినిపిస్తున్నాయి. మిణుగురు పురుగుల మిలమిలా మెరుస్తూ రాత్రికి మరింత శోభని చేకూరుస్తున్నాయి.

బలికి కట్టబడిన మేకపోతు గిలగిలా కొట్టుకుంటూ హృదయ విదారకంగా అరుస్తోంది.

రేడియం డయల్ వాచ్‌లో టైం చూసాడు రంగారావు.

ఒంటిగంట దాటుతోంది.

నిద్ర రాకుండా టీ త్రాగాడు.

ఉండుండి శ్వాస ఆగిపోతుందా అన్నట్లుగా గబ్బుకంపు.

పొద చాటున చిన్న అలికిడి.

రెండు కళ్ళు మిరుమిట్లు గొలిపేలా పొద చాటు నుండి పొంచి చూస్తున్నాయి. అంటే చారల మెకం వచ్చిందన్న మాట. వేట మీదకి ఉరికే ముందు ఫ్రీజ్ అయిపోయి పరిసరాలు తనకి అనుగుణ్యంగా ఉన్నాయో లేదో అని పరిశీలిస్తోంది అనుకుంటూ ఊపిరి తీసుకుని రైఫిల్ అందుకున్నాడు రంగారావు.

బలికి కట్టబడిన మేకపోతు కూడా ఆపద పసిగట్టిందో ఏమోగానీ దాని అరుపులు మరింత ఎక్కువయ్యాయి.

ఉన్నట్టుండి ఒక నిశ్చయానికి వచ్చినవాడిలా ట్రిగ్గర్ మీద వేలుంచాడు.

ఈ దెబ్బతో పులి పడిపోవాలి అనుకుంటూ నిశీథిలో లక్ష్యాన్ని నిర్దేశించుకుంటూ ట్రిగ్గర్ నొక్కాడు.

గురి తప్పలేదు.

అనుకున్న ప్రకారమే ఎదురుగావున్న మంచెకి కట్టబడిన బలమైన త్రాటి ముడికి తగిలి మంచె తిరగబడింది.

అంతే! తృటికాలంలో పులి క్రింద పడింది.

మనిషి రక్తానికి అలవాటుపడిన మేనీటర్ బలికి కట్టబడిన మేకను వదిలి క్రిందపడిపోతూ ఆర్తనాదం చేసిన జానకిరావ్‌ని నోట కరుచుకుంది.

ఒకే ఒక్క పంజా దెబ్బతో రంగారావుని పట్టుకున్న సమస్య వదిలిపోయింది.

ఈసారి రెండవ గుండు ఉపయోగించక తప్పింది కాదు రంగారావుకి.

వెన్నెల వెలుగులో చారల మెకం నోట గిలగిలలాడుతున్న జానకిరావ్ క్లియర్‌గా కనిపించాడు. నోట కరచుకుని ఒక్క ఉరుకు ఉరికింది చారలమెకం. ఉరికిన పులి నేలని ముట్టకుండానే రంగారావు రైఫిల్ రెండవ గుండు విడిచింది.

అంతే... పులి నేలకొరిగింది భీభత్సంగా అరుస్తూ.

మేక సేవ్ అయింది.

రంగారావు మంచె దిగాడు.

కొన ఊపిరితో ఉన్న జానకిరావ్ ''మామయ్యగారూ!'' అని పడిపోయాడు.


ద్రోహచింతనతో తనకే ద్రోహం తలపెట్టినందుకు శిక్ష విధించినా ఓ ప్రక్క మాలతి గుర్తుకువచ్చి అంతరంగంలో లావణ్య మెదుల్తుండగా ఓ కంట నీరూ, ఓ కంట రక్తం చిందిస్తూ ''క్షమించమ్మా మాలా!'' అనుకుని జీప్ బంగ్లావైపు పోనిచ్చాడు.

క్షణాలమీద మాలతిని, లావణ్యని వెంటబెట్టుకుని ఆ స్థలానికి వచ్చాడు రంగారావు.

ఆ రాత్రి వెన్నెల వెలుగులో మాలతి తన భర్త శవం మీద పడి హృదయ విదారకంగా ఏడుస్తుంటే 'మేక గురించని పులిని వేటాడక తప్పదు. క్షమించమ్మా మాలా!' అని మనస్సులోనే విలపిస్తుండగా రెండు అశ్రువులు రాలాయి ఎప్పుడూ కంట తడి పెట్టననుకునే టైగర్ రంగారావుకి.

అంతరంగంలో ''పులులకి మనస్సులుండవా అంకుల్?'' అంటూ హృదయంవిదారకంగా ఛాలెంజ్ చేస్తోంది మాలతి.


★



## నో పార్కింగ్!

టోక్యోలో సైకిల్ పార్కింగ్ చేయడం చాలా కష్టం. సబర్బన్ సెంటర్‌లో సైకిళ్ళు పార్కు చేసి వాళ్ల వాళ్ళ ఆఫీసులకు వెళ్తుంటారు జనం. అయితే ఇటీవల ట్రాఫిక్ సమస్య ఎక్కువైపోయి పోలీసులు జరిమానా విధించడం మొదలుపెట్టారు. హైటెక్ సైకిల్స్ ఇళ్ళనుండి తేవద్దని, అద్దెకు తీసుకుని వాడుకుని మళ్ళీ రిటన్ చేసి వెళ్లిపొమ్మంటున్నారు. అయితే అద్దెకు తీసుకున్న వాళ్ళు ఓ కంప్యూటర్ కార్డు కొనుక్కుంటే చాలు. ఆ కార్డ్ చూసి సైకిల్ అద్దెకిచ్చేస్తారు. అయితే ఇక నుండి సైకిల్ పార్కింగ్ ఉండదని అక్కడి పోలీసుల ఆలోచన.

## కుక్కల ఖర్చు



బ్యాంకాక్ రాజధాని థాయ్‌లాండ్‌లో ఇటీవల కుక్కలకోసం వెటర్నటీ వార్డులు వెలిసాయి. తమ పెంపుడు కుక్కలకు జబ్బు రాగానే వీధిలో వదిలేస్తున్నారు అక్కడి ప్రజలు. అది పెద్ద తలనొప్పిగా తయారయిందని అక్కడి ప్రభుత్వం కుక్కల కోసం ఫైవ్‌స్టార్ లెవెల్లో వెటర్నటీ హాస్పిటల్ కట్టారు. 23 నుండి 92 డాలర్లు మాత్రమే ప్రతి కుక్కకీ ఖర్చవుతుందిట. ఈ మాత్రం ఖర్చు మేము పెట్టగలం అంటున్నారు. ఈ కుక్కల కొలతలు తీసుకుని వాటికోసం వీల్‌ఛైర్స్ కూడా తయారు చేస్తున్నారు. కుక్కలు హాయిగా ఎంజాయ్ చేస్తున్నాయట దీన్ని. వెరీగుడ్!

- ప్రియ

